బీబీనగర్ కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా చెక్కు అందజేసిన బీఆర్ఎస్ నాయకులు

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

● ఆ పార్టీ మండలాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు

బీబీనగర్, ఫిబ్రవరి 8 : కార్యకర్తలకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆ పార్టీ మండలాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు అన్నారు. మండలకేంద్రానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త శోభ ఇటీవల అనారోగ్యం మృతి చెందింది. ఆమెకు బీఆర్ఎస్ సభ్యత్వం ఉండడంతో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో పార్టీ బీమా రూ.2 లక్షలు మంజూరయ్యాయి. సంబంధిత చెక్కును స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం శోభ కుటుంబ సభ్యులకు ఆయన అందజేశారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు మల్లగారి శ్రీనివాస్, మండల కోఆప్షన్ సభ్యుడు అక్బర్, మాజీ ఉపసర్పంచ్ దస్తగిరి, బీఆర్ఎస్ నాయకులు నరహరి, శివుడు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లిలో చిటికీని పరిశీలిస్తున్న ఫ్యాషన్ డిజైన్ విద్యార్థులు

పోచంపల్లిలో నిఫ్ట్ విద్యార్థులు

● చేనేత వస్త్రాల తయారీ పరిశీలన

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 8 : హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ(నిఫ్ట్)కి చెందిన విద్యార్థులు 34 మంది గురువారం భూదాన్‌పోచంపల్లిని సందర్శించారు. చేనేత సహకార సంఘం, టూరిజం పార్క్, చేనేత గృహాలను సందర్శించి మగ్గాలపై తయారవుతున్న చేనేత వస్త్రాలను పరిశీలించారు. వస్త్రాల తయారీ విధానం, రంగుల అద్దకం, కార్మికుల జీవన స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. వీరికి హెచ్‌ఓడీలు జ్యోతిర్మయి, సుస్మితాపాటిల్ మార్గదర్శనం చేశారు.

బాసర అమ్మవారికి పోచంపల్లి పట్టు చీరె

● మగ్గంపై నేస్తున్న చేనేత కళాకారుడు రామకృష్ణ

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 8 : ప్రసిద్ధి చెందిన బాసర పుణ్యక్షేత్రంలో సరస్వతీ అమ్మవారికి వసంత పంచమి వేడుకల్లో భాగంగా ప్రత్యేకంగా నేసిన చేనేత పట్టు చీరెలను అందించాలని సంకల్పించారు. ఇందు కోసం యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లికి చెందిన చేనేత కళాకారుడు మేకల రామకృష్ణ బాసర పుణ్యక్షేత్రానికి వెళ్లి పోచంపల్లి పట్టు చీరెలు, స్వామివారికి పంచెలు, శాలువాలను మగ్గంపై తయారు చేస్తున్నాడు. సరస్వతి, కాళీమాత, పార్వతీదేవికి తొమ్మిది గజాల చీరెలు, దత్తాత్రేయ స్వామికి పంచె, శాలువాను నేస్తున్నాడు. ఈ నెల 14న వసంత పంచమి నాటికి చీరెలు తయారు కానున్నట్లు రామకృష్ణ తెలిపాడు.

బాసరలో సరస్వతీ అమ్మవారికి పట్టు చీరె నేస్తున్న పోచంపల్లి చేనేత కళాకారుడు మేకల రామకృష్ణ

ఆలయ ట్రస్ట్ అన్నదాన సత్రం, చేనేత నాయకులు, ఆలయ ఈఓ సహకారంతో చేనేత వస్త్రాలు రూపొందిస్తున్నానని, అమ్మవారికి పట్టు చీరె తయారు చేసి సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నాడు.

మూసీ నది నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు

యథేచ్ఛగా మూసీ నుంచి ఇసుక తరలింపు!

మోత్కూరు, ఫిబ్రవరి 8 : మండలంలోని దత్తప్పగూడెం వద్ద గల మూసీ నది నుంచి నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. గుట్టు చప్పుడు కాకుండా తరలించి వ్యవసాయ బావుల వద్ద కుప్పలు పోసుకొని రాత్రి వేళలో లారీలతో నింపుతున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని నాగుల బండ, పొడిచేడు శివారు ప్రాంతం నుంచి రామన్నపేట మండలంలోని తుర్కపల్లి శివారు నుంచి ఇసుకను తరలించి వ్యవసాయ బావుల వద్ద డంప్ చేస్తున్నారని రైతులు కొండ్రాతి బక్కయ్య, బాసవిని మల్లయ్య తెలిపారు. ఇసుక తరలింపుతో సాగు నీటి కోసం మూసినదిలో వేసుకున్న బోర్లు వట్టిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీనిపై తాసీల్దార్ డి రాంప్రసాద్‌ను వివరణ కోరగా.. మూసి నది నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు తమకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని, ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నర్సింహ

మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

● సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నర్సింహ

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 8 : కేంద్ర ప్రభుత్వ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ కోరారు. గురువారం మండలంలోని పిలాయిపల్లిలో సీపీఎం గ్రామశాఖ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నో త్యాగాల పోరాటాల ఫలితంగా ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేసుకుంటే వాటిని కార్పొరేట్ శక్తులకు అమ్ముతున్నారని ఆరోపించారు. దేశంలో విద్య, వైద్యం, ఉపాధి అందరికీ అందే పరిస్థితి లేదని, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ, రాజ్యాంగ రక్షణ కోసం బీజేపీని చిత్తుగా ఓడించాలని కోరారు. సమావేశంలో సీపీఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, నాయకులు అందెల జ్యోతి, గూడూరు బుచ్చిరెడ్డి, యాదయ్య, గంగారెడ్డి, భిక్షపతి, అశోక్, లావణ్య పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

● కలెక్టర్ హనుమంతు కె జెండగే

● పెద్దగూడెం అంగన్‌వాడీ, హైస్కూల్ పరిశీలన

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 8 : పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ హనుమంతు కె.జెండగే అన్నారు. పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని పెద్దగూడెం హైస్కూల్, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. అంగన్‌వాడీలో ఎంతమంది పిల్లలు ఉన్నారని, పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారంపై ఆరా తీశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల విద్యాభ్యాసం గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సమయానికి వస్తున్నారా? పాఠాలు బోధిస్తున్నారా? అని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆయన వెంట తాసీల్దార్ వీరాబాయి, ఆర్ఐ నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ మన్నె పద్మారెడ్డి ఉన్నారు.

పెద్దగూడెం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతు కె జెండగే

నీటి నిల్వలను పరిశీలిస్తున్న అధికారులు

నీటి కోసం అధికారుల సర్వే

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 8 : భూగర్భజల శాఖ ఆధ్వర్యంలో నృసింహ రిజర్వాయర్‌లో భాగంగా ముంపు గ్రామం బీఎన్ తిమ్మాపురం కొత్త కాలనీకి నీటి సౌకర్యం కోసం అధికారులు గురువారం బస్వాపురం సమీపంలో సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కొత్త కాలనీ బీఎన్ తిమ్మాపురం పట్టణ శివారులో ఏర్పాటు చేస్తున్నందున అధికారులు నీటి లభ్యత ఉన్న ప్రాంతాలను గుర్తింస్తున్నారు. కార్యక్రమంలో భూభౌతిక శాస్త్రవేత్త మ్యాట్రీస్, హైడ్రో జియాలజిస్టు స్వాతిశ్రీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కందుకూరి మోహర్‌సాయి, అధికారి సీహెచ్ ఆంజనేయులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామం పరిశుభ్రంగా మారాలి

● ఎంపీపీ మంగమ్మ

ఆత్మకూరు(ఎం), ఫిబ్రవరి 8 : ప్రతి గ్రామం పరిశుభ్రంగా మారేలా ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలంగౌడ్ సూచించారు. ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ప్రధాన వీధుల వెంట మురుగు కాల్వను పరిశీలించి నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆమె వెంట ఎంపీడీఓ నిరంజన్‌వళి, ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ చందర్‌గౌడ్, ఏపీఓ రమేశ్, మాజీ ఉప సర్పంచ్ కాశి నాథ్, పంచాయతీ కార్యదర్శి ఆనంద్‌కుమార్, బిల్ కలెక్టర్ సుదర్శన్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం)లో మురుగుకాల్వను పరిశీలిస్తున్న ఎంపీపీ మంగమ్మ, ఎంపీటీసీ కవిత

ఆలేరు రూరల్ : శారాజీపేటలో పారిశుధ్య కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రత్యేకాధికారి అనూరాధ

ఆలేరు రూరల్ : ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని గ్రామాల్లో అధికారులు పారిశుధ్య పనులు నిర్వహించారు. మురుగు కాల్వలు, వీధులను శుభ్రం చేయించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి అనూరాధ, ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు, ఎంపీఓ సలీం, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

కూరెళ్లకు సన్మానం



కూరెళ్లను సన్మానిస్తున్న పాశం భాస్కర్

రామన్నపేట, ఫిబ్రవరి 8 : పద్మశ్రీ పురస్కారం అందుకోనున్న కూరెళ్ల విఠలాచార్యను వెల్లంకి గ్రామంలోని ఆయన స్వగృహంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ గురువారం శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సాహితీ రంగంలో కూరెళ్ల రచనలు భావితరాలకు ఆదర్శనీయమన్నారు. పరిశోధన యువకులు పట్టణాల నుంచి కూరెళ్ల గ్రంథాలయం బాట పట్టారన్నారు. కార్యక్రమంలో నకిరేకంటి మొగలయ్య, తాటిపాముల శివకృష్ణ, ఏలే చంద్రశేఖర్, రాచకొండ కృష్ణ, జంగయ్య, నరేశ్, లింగస్వామి, మధు, శివర్మ, రాజు పాల్గొన్నారు.

విద్యార్థినుల మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

● మల్లు లక్ష్మి

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 8: యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న ఎస్సీ వసతి గృహంలో ఇద్దరు బాలికలు ఆత్మహత్య ఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ హాస్టల్‌ని గురువారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఘటన జరిగి ఆరు రోజులు అవుతున్న సంబంధిత అధికారులు ఎలాంటి కారణాలు కూడా స్పష్టంగా చెప్పనటువంటి పరిస్థితి అని ఆవేదన వ్యక్తం చేశారు. వార్డెన్, పీఈటీ, డ్రైవర్, వంట మనుషులపైన విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బట్టుపల్లి అనూరాధ, అల్లూరి నాగమణి, మాయ రాణి పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయకపోవడం సీఎం రేవంత్ చేతగాని తనమే..

● బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొంగిడి మనోహర్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న గంగిడి మనోహర్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 8 : కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి విమర్శించారు. గావ్ చలో కార్యక్రమంలో భాగంగా మండలంలోని సర్వేల్ గురువారం ఆయన పర్యటించారు. డిసెంబర్ 9న రూ. 2 లక్షలు రైతుల రుణ మాఫీ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఇంత వరకు అమలు చేయకపోవడం రేవంత్ రెడ్డి చేతగాని తనమే అని ఎద్దేవా చేశారు. మెగా డీఎస్సీ,రెండు లక్షల ఉద్యోగాలు త్వరగా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో భాస్కర్ నర్సింహ, బచ్చనగోని దేవందర్, నంగాగిరి జగత్, వంగారి రఘు, మల్లేశ్ , గిరిబాబు పాల్గొన్నారు.

వీధి కుక్కల దాడిలో ముగ్గురికి గాయాలు

భువనగిరికలెక్టరేట్, ఫిబ్రవరి 8 : పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో గురువారం వీధి కుక్కల దాడిలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాలనీకి చెందిన ఉడుత నవత, లండాలు, చిన్నారి పూర్విక్‌లపై కుక్కలు దాడి చేశారు. ఈక్రమంలో ఇద్దరు మహిళలు, చిన్నారికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను భువనగిరి ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

వీధి కుక్కల నుంచి రక్షణ కల్పించాలని వినతి

భువనగిరి అర్బన్ : పట్టణంలోని పలు వార్డుల్లో వీధి కుక్కల బారి నుంచి రక్షణ కల్పించాలని 24వ వార్డు కౌన్సిలర్ రత్నపురం బలరాం గురువారం మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డిని కోరారు. వార్డులలో చిన్న పిల్లలు, వృద్ధులు, అంగన్‌వాడీ టీచర్లను వీధి కుక్కలు గాయపర్చుతున్నాయని, వాటి నుంచి వెంటే రక్షణ కల్పించాలని కోరారు.

వైద్య కళాశాలను కొడంగల్‌కు తరలించవద్దు

● బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు శ్రీనివాస్

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 8 : బీఆర్ఎస్ ప్రభుత్వం యాదగిరిగుట్టకు మంజూరు చేసిన వైద్యకళాశాలను కొడంగల్‌కు తరలించవద్దని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రచ్చ శ్రీనివాస్ కోరారు. గురువారం తాసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 జూల్ 5న యాదగిరిగుట్టకు వైద్య కళాశాలతోపాటు 100 పడకల ఆస్పత్రిని కేటాయించిందన్నారు. ఈ ప్రాంతంలో వైద్య కళాశాల ఏర్పాటు చేస్తే ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగవకాశాలు లభిస్తాయని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మెడికల్ కళాశాలను కొడంగల్‌కు తరలించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలుస్తుందని పేర్కొన్నారు. ఇది దుర్మార్గమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ఇలాంటి ప్రయత్నాలను కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోవాలని, లేకుంటే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు కళ్లెం శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

12 నుంచి వేంకటేశ్వరస్వామి ఆలయ పూర్ణ ప్రతిష్ఠ మహోత్సవాలు

రాజాపేట, ఫిబ్రవరి 8 : మండలంలోని రేణికుంట శివారులో రేయిన్‌బో రియల్టర్స్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన సంకల్ప సిద్ధి వేంకటేశ్వరాలయ పూర్ణ ప్రతిష్ఠ మహోత్సవాలు మార్చి 12 నుంచి 18 వరకు కొనసాగనున్నాయని రేయిన్‌బో రియల్టర్స్ యాజమాన్యం తెలిపారు. గురువారం మండల కేంద్రంలో పూర్ణ ప్రతిష్ఠ మహోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఉత్సవాలకు బిక్కవోలు కేశవాచార్యులు, గౌతమ్‌కృష్ణ, టీటీడీ ప్రధాన అర్చకులు వేణుగోపాల్, మత్తు భట్టర్‌స్వామి, బ్రహ్మభట్ల శ్రీనాథ్ శర్మ సిద్ధాంతి రానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రేయిన్‌బో రియల్టర్స్ కూర కల్యాణీభద్రీనాథ్, కుంబాల శోభారాణీఎల్లారెడ్డి, సూదిరెడ్డి కళావతీనాగిరెడ్డి, పట్టం మంజులారాఘవేంద్ర, సమ్మేట వెంకటరాజేశ్వరీశ్రీనివాస్‌రావు దంపతులు, ఆలయ సిల్పి పెద్దిశెట్టి అశిరమూర్తి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌లో జిల్లా విద్యార్థినికి ప్రథమ బహుమతి

శ్రేయ

భువనగిరికలెక్టరేట్, ఫిబ్రవరి 8 :రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌లో జిల్లా విద్యార్థిని శ్రేయప్రతిభ కనబర్చి ముందువరుసలో నిలిచిందని డీఈఓ నారాయణరెడ్డి గురువారం తెలిపారు. రాష్ట్రీయ స్థరీయ బాల వైజ్ఞానిక్ ప్రదర్శన్ (ఆర్ఎస్‌బీవీపీ)- సైన్స్ ఫెయిర్‌లో భువనగిరి పట్టణంలోని మదర్ థెరిస్సా ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని శ్రేయా సురేశ్ రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం నిలిచిందన్నారు. గైడ్ టీచర్ రాజేశ్, జార్జ్ సహకారంతో రాష్ట్రస్థాయిలో తృణధాన్యాలు- ఆరోగ్యం, సుస్థిర భూమి అనే అంశంలో సెమినార్‌ను ఇచ్చి మొదటి బహుమతి పొందారన్నారు. విద్యార్థిని పాఠశాల ప్రిన్సిపల్ సురేశ్, గైడ్‌లు రాజేశ్, జార్జ్, ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి భరణి కుమార్ అభినందించారు.

ఇంటి వద్దనే గ్యాస్ కనెక్షన్ దరఖాస్తుల పరిశీలన

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 8: ప్రజాపాలన భాగంగా రూ. 500 సిలిండర్ కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో గ్యాస్ కనెక్షన్ నంబర్ తప్పుగా ఉన్న దరఖాస్తులను ఇంటి వద్దకు వచ్చి పరిశీలించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. గ్యాస్ పాసు పుస్తకం అందుబాటులో ఉంచాలని, కేవలం గ్యాస్ కన్స్యూమర్ నంబర్ తప్పుగా ఉన్న దరఖాస్తులు మాత్రమే పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు.



మోత్కూరు పాత బస్టాండ్ వద్ద ఆందోళన చేస్తున్న మున్సిపల్ కార్మికులు

మున్సిపల్ కార్మికుల ఆందోళన

మోత్కూరు, ఫిబ్రవరి 8 : వేతనాలు చెల్లించాలని కోరుతూ మోత్కూరు మున్సిపల్ కార్మికులు గురువారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం తమ వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మికులు లక్ష్మి, శోభ, లింగమ్మ, సైదమ్మ, మల్లమ్మ, ఆండాలు, బుచ్చమ్మ, లక్ష్మి, చిన్నరేణుక, పెద్దరేణుక, లింగమ్మ, స్వప్న, అనూష, ఎల్లమ్మ, శ్రీహరి, గీత, యాదమ్మ, రాములు, అరవింద్, పద్మ, ఎల్లయ్య, చంద్రయ్య, మత్స్యగిరి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి రూ.26వేల కనీస వేతనం అందజేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ శ్రీనివాస్‌కు సమ్మె వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16న దేశవ్యాప్తంగా నిర్వహించే కార్మికుల సమ్మె గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వసంత, రుక్మిణి, ప్రమీల, రాములమ్మ, నరేశ్, ముత్తమ్మ, శారద, హరికృష్ణ, రాజు, శంకరయ్య పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలను తరలించొద్దని వినతి

భువనగిరికలెక్టరేట్, ఫిబ్రవరి 8 : జిల్లాకు కేటాయించిన మెడికల్ కళాశాలను వేరే ప్రాంతానికి తరలించొద్దని బీజేవైఎం నాయకులు డీఆర్ఓ పద్మజా రాణికి గురువారం వినతి పత్రం అందజేశారు. గత రాష్ట్ర ప్రభుత్వం 8 మెడికల్ కళాశాలలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని, అందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడం కోసం స్థలం కేటాయించి అనుమతి కూడా మంజూరు చేసిందని అన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం మెడికల్ కళాశాలలో భువనగిరి జిలాల్లో కళాశాలకు సరైన వసతులు లేవని రద్దు చేస్తున్నట్టు ప్రకటించారని, మంజూరైన కళాశాలను వెనక్కి తీసుకోవడం సరైందికాదన్నారు. వెంటనే యాదాద్రి భువనగిరి జిల్లాకు కేటాయించిన మెడికల్ కళాశాలను ఇక్కడే నిర్మించాలని లేనిచో యువమోర్చా ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం జోనల్ ఇన్‌చార్జి పట్నం కపిల్, కౌన్సిలర్, బీజేపీ జిల్లా కార్యదర్శి రత్నపురం బలరాం, యువ నాయకులు ఉడత భాస్కర్, నాగు వినోద్, రాళ్ల బండి కృష్ణచారి, కుచ్చుల మహేశ్, బూరుగు మణికంత, మంగు నర్సింహారావు, కట్కమోజు ఉషకిరణ్ పాల్గొన్నారు.

నేడు మోత్కూరు మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం

మోత్కూరు, ఫిబ్రవరి 8 : మోత్కూరు మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రీమేఘారెడ్డిపై శుక్రవారం పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో అవిశ్వాస సమావేశం జరుగనుంది. భువనగిరి ఆర్డీఓ అమరేందర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించనున్నారు. గత నెల 20న చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం ప్రవేశపెడుతూ జిల్లా కలెక్టర్‌కు బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు చెందిన 9మంది కౌన్సిలర్లతో తీర్మాణ పత్రం అందజేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నేడు ఉదయం 11 గంటలకు మున్సిపల్ సమావేశం నిర్వహించనునట్లు కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు.

భూదాన్‌పోచంపల్లి ఎస్ఐగా భాస్కర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 8 : భూదాన్‌పోచంపల్లి ఎస్ఐగా కె.భాస్కర్‌రెడ్డి నియమితులయ్యారు. ఇటీవల ఇక్కడ పనిచేసిన ఎస్ఐ విక్రమ్‌రెడ్డి హైదరాబాద్ క్రైమ్ బ్రాంచ్‌కు బదిలీ కాగా, ప్రస్తుతం పని చేస్తున్న సురేశ్‌కుమార్ పోచారం పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు.

గ్రామీణ బంద్ పోస్టర్ ఆవిష్కరణ

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 8: కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16 న చేపట్టనున్న గ్రామీణ బంద్ పోస్టర్‌ను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం భువనగిరి కొత్త బస్టాండ్ వద్ద ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఇమ్రాన్, నాయకులు గనబోయిన వెంకటేశ్ పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించాలి

● ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజు

బొమ్మలరామారం, ఫిబ్రవరి 8 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఐ మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎస్సీ, బీసీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, విద్యార్థుల సౌకర్యార్థం ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

నాట్య కళామండలి అధ్యక్షుడికి సన్మానం

ఆత్మకూరు(ఎం), ఫిబ్రవరి 8 : మండల కేంద్రంలోని రామలింగేశ్వర నాట్య కళామండలి అధ్యక్షుడిగా ఎన్నికైన పైళ్ల దామోదర్‌రెడ్డిని గురువారం నాట్య కళామండలి కళాకారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ గుండెగాని ఐలయ్యగౌడ్, మాజీ చైర్మన్లు గడ్డం దశరథగౌడ్, దొంతరబోయిన భాస్కర్, కళాకారులు నర్సయ్య, ఇస్తారి, సత్తయ్య, పద్మారెడ్డి, రాజు, గణేశ్, శంకరయ్య, దయానందం పాల్గొన్నారు.

వరిలో తెగుళ్లపై క్షేత్ర పరిశీలన

మోత్కూరు, ఫిబ్రవరి 8 : మండలంలోని పాటిమట్ల, కొండగడపలో వరిలో తెగుళ్లను మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.అశోక్ పరిశీలించారు. అగ్గి తెగుళ్ల నివారణకు ఐసోపొర్థియోలిన్ ఎకరాకు 300మిల్లీ లీటర్లు, లేదా ట్రైఫ్లాక్సిస్టోబిన్ 25శాతం టేబుకొనజోల్ 50శాతం, 160 గ్రాములు చొప్పున పిచికారీ చేయాలన్నారు. ప్రస్తుతం వరిలో ఉల్లికొడు సల్ఫయిడ్ లక్షణాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

మెగా మురళికి ధ్యాన యోగి అవార్డు

మురళి

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 8 : తారా ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ధ్యానర్షి మెగా మురళికి ధ్యాన యోగి అవార్డును అందజేయనున్నట్లు తారా ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు సంకె రాజేశ్ గురువారం తెలిపారు. పలు సేవా కార్యక్రమాలు చేసినందుకు ఈనెల 11న శిల్పకళావేదిక హైదరాబాద్‌లో మురళికి అవార్డును అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

విద్యార్థినుల ఆత్